# ఎంతటి వాడయా మా రామయ్యా...

**...బెంబి**

ఎంతటి వాడయా మా రామయ్యా...
ముద్దుగారు మోమున మురపించు నవ్వుల
ఉంగారాగ రాగముల ఊయలలూగు బాలుడయా

ఎంతటి వాడయా మా రామయ్యా...
పాలబువ్వలను గోరుముద్దలు దిను పాపడయా
పాలమీగడలు గుచ్చుకొనఁగ నొచ్చు సుకుమారుడయా

ఎంతటి వాడయా మా రామయ్యా...
గలగల మువ్వల బుడిబుడి నడకల వాడయా
కిలకల కేరింతలతో జాబిల్లిని రమ్మందునయా

ఎంతటి వాడయా మా రామయ్యా...
చిన్ని బాణము చేతను బట్టి చిట్టి కండలు చూపునయా
చిన్ని తండ్రిని ఎత్తుకొనులోపు అలసి నిద్దుర పోయనయా

ఎంతటి వాడయా మా రామయ్యా...
ముక్కోటి దేవతల వరాల జల్లయా, ముద్దుల మూటయా
ముద్దుగ దోబూచులాడు ముచ్చట తీరనేలేదయా

ఎంతటి వాడయా మా రామయ్యా...
ముక్కు పచ్చలారని బాలుని పంపుటయా
మొక్కెద నీ పాదాలకు మునివరా కరుణించవయా

యాగ రక్షణకు రాముణ్ణి పంపమని విశ్వామిత్రుడు అడిగినప్పుడు ధశరథుడు పై విధంగా అని ఉండవచ్చు...